విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 19 జూన్ 2025

# ఆర్డిటి సేవల పునర్ధరణ కోసం ప్రజా పరిరక్షణ పాదయాత్ర




- కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సేవలను పునర్ధరించండి
- కళ్యాణదుర్గం నుండి 14వ రోజు కొనసాగుతున్న పాదయాత్ర
- మాజీ ఎంపీ తలారి రంగయ్య, సీనియర్ నాయకులు ఉమామహేశ్వర నాయుడు
- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన పలువురు ఎంపీపీలు



ఆత్మకూరు, జూన్ 18 (అనంత ప్రభ)
భారతదేశంలోని అట్టడుగునా ఉన్నటువంటి నిరుపేదల యొక్క దీన పరిస్థితిని చూసి చెలించి పోయిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని సంకల్పించి మొట్టమొదటిసారిగా మహారాష్ట్రలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ యొక్క సేవను ప్రారంభించడంతో అక్కడ ఆ రాష్ట్రంలో ఉన్నటువంటి ధనికులు వ్యాపారవేత్తలు నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని వారి జీవితాలతో ఆడుకుంటున్నటువంటి తరుణంలో ధనికులు వ్యాపారవేత్తల యొక్క ఆగడాలకు ఆర్డిటి సంస్థ యొక్క సేవల ద్వారా వారి ఆగడాలకు అడ్డుకట్ట పడడంతో అది నచ్చక ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఈ యొక్క సేవలో ఈ రాష్ట్రానికి అవసరం లేదని మహారాష్ట్ర ప్రభుత్వం ఫాదర్ విన్సెంట్ ఫెర్రలు స్వదేశానికి తిరిగి పంపడంతో స్పెయిన్ లోని కొద్ది రోజులు స్వదేశంలోనే ఉండి ఎలాగైనా భారతదేశంలోని నిరుపేదల యొక్క జీవితాలను మెరుగుపరచాలని లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఎంచుకోవాలని సంకల్పించి 1969 లో మరి భారతదేశానికి తిరిగి రావడంతో నాడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మరియు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డిని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కలిసి ఆర్డిటి సంస్థ ద్వారా అనంతపురం జిల్లాలోని అట్టడుగున ఉన్నటువంటి నిరుపేదలకు సేవనందిస్తామని చెప్పడంతో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి , ఆర్డిటి సంస్థ యొక్క సేవలు అనంతపురం జిల్లా కు చాలా అవసరమని ఆర్డిటి సంస్థను అనంతపురం జిల్లాలో ప్రారంభించాలని ఆదేశించడంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలోని మొట్టమొదటిసారిగా కళ్యాణదుర్గం నుండి సేవలను ప్రారంభించి నేడు జిల్లాలోని నిరుపేదల యొక్క సంక్షేమమే లక్ష్యంగా గ్రామ గ్రామాన జిల్లాలోని ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల కు అండగా ఉంటూ ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలిచినటువంటి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ యొక్క సేవలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం యొక్క ఆంక్షలతో జిల్లాలోని గ్రామ గ్రామాన ఆర్డిటి సేవలు ఆగిపోవడంతో ఆర్డిటి యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి జిల్లాలోని ఆర్డిటీ సేవలను కొనసాగించాలని మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మరియు సీనియర్ నాయకులు ఉమామహేశ్వర నాయుడు కలసి ప్రజా పరిరక్షణ సమితి పాదయాత్రను కళ్యాణదుర్గం నుండి ప్రారంభించి జిల్లా కేంద్రానికి చేరుకోవాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేస్తూ 14 రోజులుగా సాగుతున్న ప్రజా పరిరక్షణ సమితి పాదయాత్ర కు పలువురు ఎంపీపీలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ కు స్పెయిన్ ప్రభుత్వం, మరియు దాతలు, స్వచ్ఛంద సంస్థలు,ద్వారా జిల్లాలోని ప్రతి సంవత్సరం 300 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందిస్తున్నాయని ఈ ఆర్థిక సాయం నిరుపేదల కోసం ఖర్చు చేస్తూ వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా సంఘాలు అన్ని రంగాల్లో కూడా ఆర్డిటి సంస్థ నిరుపేదల అండగా నిలుస్తూ ఆదుకోవడం జరుగుతోందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆంక్షలతో అర్ధాంతరంగా ఆర్డిటి సేవలు ఆగిపోవడం చాలా బాధాకరమని నిరుపేదలతో పాటు ఆర్డిటి సేవలు అందుకుంటున్న అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడే పరిస్థితి దాపరిస్తుందని పేద ప్రజల కోసం, ఆర్ డి టి సంస్థ యొక్క సేవలను పునర్ధరణం కోసం కళ్యాణదుర్గం నుండి సాగుతున్న ఈ ప్రజా పరిరక్షణ సమితి పాదయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా ఈ పాదయాత్ర సాగుతుందని ఈ పాదయాత్ర రాజకీయ పార్టీల కు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా పరిరక్షణ సమితి పాదయాత్రలో పాల్గొంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఈ ప్రజా పరిరక్షణ సమితి యొక్క పాదయాత్ర లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువెళ్లాలని ఆమె అన్నారు. అయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం సేవలను మేము తప్పు పట్టడం లేదని జిల్లాలోని ఆర్డిటి సంస్థ యొక్క సేవల గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు లక్షలాది కుటుంబాలు ఆర్ డి టి సంస్థ పై ఆధారపడి జీవిస్తున్నారని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో నిరుపేదలను నిరాశ్రయులను చేయొద్దని ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ పాదయాత్రలో కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత, బ్రహ్మసముద్రం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, కంబదూరు ఎంపీపీ భీమేష్, కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ, కుందుర్పి ఎంపీపీ నాగరాజు, విడపనకల్లు ఎంపీపీ పుష్పవతి, వజ్రకరూరు ఎంపీపీ దేవిబాయి, తదితరులు ప్రజా పరిరక్షణ సమితి పాదయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు

# యోగాంధ్రాను విజయవంతం చేద్దాం.. మన వారసత్వ సంపదను ప్రపంచానికి చాటుదాం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జూన్ 18 (అనంత ప్రభ)
యోగాంధ్ర-2025" మహోత్సవాల్లో భాగంగా శింగనమల నియోజకవర్గం, శింగనమల మండలం కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన సామూహిక యోగ కార్యక్రమంలో ఆర్డిఓ కేశవ నాయుడు కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి యోగాసనాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తులు కాబట్టి భారతదేశమంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట యోగా చేసే విధంగా అందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.ప్రతిరోజు మనం ఎన్నో పనుల్లో ఒత్తిడికి గురవుతుంటాం. ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సేపు యోగా తప్పనిసరిగా యోగా చేయాలని,మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు
నాయుడు స్ఫూర్తిగా తీసుకొని.ప్రతిరోజు యోగా చేయాలి కోరారు. యోగా చేయడం వలన మనం ఆరోగ్యంగా ఉండడమే కాకుండా,ఏదైనా చిన్న చిన్న శ్వాస సమస్యలున్నా కూడా అవి తగ్గేదానికి అస్కరం ఉంటుందన్నారు.ఈ యొక్క యోగ కార్యక్రమాన్ని దయచేసి ఇక్కడ ఉన్న వాళ్లంతా కూడా
నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలియజేసి, వాళ్లని కూడా ప్రతిరోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈనెల 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవ్వనున్న "యోగాంధ్ర-2025" కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరస నాయుడు , టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , 6 మండలాల కన్వీనర్లు,ఎక్స్ ఎంపీపీలు,ఎక్స్ జెడ్పిటిసిలు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు,అంగన్వాడి సిబ్బంది,వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర



ధర్మవరం, జూన్ 18 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది నిండుతున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు నడక ద్వారా రావాలని నిర్ణయించారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఆయన ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాదయాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించబడింది. ఈ పాదయాత్ర ప్రధానంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, శుభ్రత, రోడ్లు, మురుగు కాల్వలు, డ్రైనేజీ, మెడికల్ సదుపాయాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఉంటుంది. అలాగే గత సంవత్సరం కాలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం, వారి అవసరాలను గ్రహించడం, తద్వారా రాబోయే రోజుల్లో మరింత సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగేందుకు మార్గరేఖలు రూపొందించడం ఈ పాదయాత్ర ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని ప్రతీ వీధిని సందర్శిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, సమస్యలు విని వెంటనే స్పందించే తత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పాదయాత్ర జరుగునుందని పేర్కొన్నారు. ఇది ఒకటి కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా, ప్రజల పాలనలో భాగస్వామ్యం కలిగే ప్రజా సంభాషణ వేదికగా మారనుంది. ప్రతి గడపకు ప్రభుత్వం %-% ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో జరగనున్న ఈ పాదయాత్రకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ముఖ్యంగా పట్టణ ప్రజలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా హరీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, నాయకులు, బిజెపి మోర్చా నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోరాటయోధుడు కామ్రేడ్ రామిరెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు



యాడికి, జూన్ 18 (అనంత ప్రభ)
సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు మాజీ సర్పంచ్ కామ్రేడ్ రామిరెడ్డి అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందగా బుధవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణస్వామి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సిపిఐ నాయకులు నారాయణ, ఆదినారాయణ యాదవ్, సుధాకర్ గౌడ్, రంగనాయకులు, లింగన్న , శ్రీనివాస్ రెడ్డి. తదితరులు రామిరెడ్డి పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలెం నారాయణస్వామి, కేశవరెడ్డి నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ రామి రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై 1976 సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీ చేపట్టే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ మండలంలోని గ్రామాల్లో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజా సమస్యలు, రైతాంగ, కార్మిక కూలీల సమస్యలపైన అనేక పోరాటాలు సమస్యల పరిష్కారానికి కృషిచేసి మండలంలోని ప్రజల మన్న లను పొందారని, 1995 సంవత్సరంలో పెద్దవడుగూరు సర్పంచ్ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజాబలంతో పోటీ చేసి ఘన విజయం సాధించి 1995 నుండీ 2000 వరకు పెద్దవడుగూరు సర్పంచ్ గా పని చేస్తూ పెద్దవడుగూరు గ్రామాభివృద్ధికి నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ పెద్దవడుగూరు గ్రామపంచాయతీ ప్రజలు మన్నలను పొందారని, మండలంలోని పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పెత్తందారుల కుట్ర కేసులో భాగంగా ఏడు సంవత్సరముల జైలు జీవితం కూడా గడిపారు. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి తుది శ్వాస వదిలారు. కామ్రేడ్ రామిరెడ్డి వయసు 72 సంవత్సరాలు ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు, రామిరెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే బంధువులు పార్టీ శ్రేణులు మండలంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలి రజక శిరీష పై దాడి సిగ్గు చేటు ...




శింగనమల, జూన్ 18 (అనంత ప్రభ)
అనంతపురం రూరల్ రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలని, రజక శిరీష పై దాడి సిగ్గు చేటు అని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో రజక శిరీష పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులపై రజక శిరీష అనేమహిళలపై నిన్నట రోజు కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో అర్థ చేసిన అప్పు 80 వేల రూపాయలు కట్టాలని రజక మహిళ శిరీషను చెట్టుకు కట్టేసి కొట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. ఇలాంటి ఆకృత్యాలకు అంతే లేకుండా పోయిందన్నారు. నేడు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో ఒక రజక మహిళను చెట్టు కట్టి తీవ్రంగా హింసించి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు అగ్రవర్ణాలకు జరిగి ఉంటే ఈపాటికి రాష్ట్రమంతా కూడా అల్లాడిపోయేది అన్నారు. అదే రజకులకు ఎస్సీ హోదా ఉంటే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పటిష్టమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ద్వారా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రజకులపై దాడులు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడేది అన్నారు. ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన తెలుగుదేశం పార్టీకి ఎస్సి హోదా గుర్తుకొస్తుందన్నారు . తిరిగి ఎన్నికల ముందు కమిటీ వేస్తారు అది నిర్వీర్యం అయిపోతోందన్నారు. ఇదంతా ఒకపక్క ప్రణాళికతో రజకుల నాలుగు శాతం ఓట్లు దండుకొని రజకులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి. నాగప్ప, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు, రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు టిసి భూషణ, రజకగౌరవ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, రజక వృత్తిదాల సమాఖ్య జిల్లా నాయకులు సి. రాజు, లక్షనారాయణ, పాండు, మల్ రాయుడు, నాగరాజు, శీను, నరసింహులు, మారుతి వెంకటేశు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక కలెక్టరేట్ రెవెన్యూ భవన్ సమావేశ మందిరం నందు దిశా కమిటీ సమీక్ష సమావేశం




అనంతపురము, జూన్ 18 (అనంత ప్రభ)
అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ అధ్యక్షతన బుధవారం స్థానిక కలెక్టరేట్ రెవెన్యూ భవన్ సమావేశ మందిరం నందు దిశా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా ఉమ్మడి అనంతపురము జిల్లా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జెసి శివ్ నారాయణ శర్మ, జడ్పీ సీఈవో శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని వాటి సమీక్ష నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష, ఇంకా ఏమైనా ఎఫెక్టివ్ గా అమలు చేయడానికి సూచనలను తీసుకుని మెరుగైన సేవలను ప్రజలకు అందించే దిశలో చర్యలు తీసుకోవడం కొరకు అన్నారు. అధికారులు సమన్వయంతో పథకాలను ప్రజలకు చేరువ చేయాలని అన్నారు. కొనసాగుతున్న సమావేశం.

## రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



యాడికి, జూన్18 (అనంత ప్రభ)
రైతుల భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రీ సర్వే సిబ్బందికి యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం యాడికి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి రీ సర్వే బృందంతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు రీ సర్వే ముందు రోజే సంబంధిత రైతులకు సమాచారం ఇవ్వాలన్నారు, ఒకవేళ సమాచారం ఇచ్చిన సంబంధిత రైతులు రాకపోతే మరొకసారి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శేషసాయి, ఆర్ ఐ కృష్ణయ్య, రీసర్వే సిబ్బంది పాల్గొన్నారు

## గడ్డివాము దగ్ధం



యాడికి, జూన్ 18 (అనంత ప్రభ )
గడ్డి వాము దగ్ధమైన ఘటన యాడికి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ సమీపంలో నిల్వ ఉంచిన రంగారెడ్డి అనే రైతుకు చెందిన గడ్డివామును కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అదుపులోకి రాకపోగా వెంటనే ఫైర్ ఇంజన్ కి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పి వేశారు, సంఘటన స్థలానికి ఎస్సై వెంకట రమణయ్య తన సిబ్బందితో చేరుకొని గడ్డివాము దగ్ధమైన ప్రదేశాన్ని పరిశీలించారు. గడ్డివాము దగ్ధమైన సంఘటనలో దాదాపు 1,30,000 నష్టం వాటిలినట్లు రైతు రంగారెడ్డి తెలుపుతూ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు

## తాసిల్దార్ కు ఫిర్యాదు



ఉరవకొండ, జూన్ 18 (అనంత ప్రభ)
ఉరవకొండ గ్రామం ఉరవకొండ పొలం సర్వే నంబర్ 538/పి,నందు 3-57ఎకరాల సాగుభూమిని హైదరాబాద్ లేవుట్ ఎల్పీ నెంబర్ 77/96 గా మార్చి ప్లాట్లు వేయడం జరిగినది. అందులో ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ వారికి ప్రజా ప్రయోజనాల కోసం 36 సెంట్లు భూమిని వదలడం జరిగినది. కావున ఈ సర్వే నంబర్ నందు భూమిని కొలతల వేయమని ఎవరైనా అడిగినచో ప్రయోజ ప్రయోజనాల కోసం వదిలిన భూమిని వదిలిపెట్టి కొలతలు చేయవలసినదిగా కోరడమైనది. కౌకుంట్ల రవి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యుడు వార్డ్ మెంబర్ రామాంజనేయులు వార్డ్ మెంబర్ మీనుగ రవి తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రైతులకు గిట్టుబాటు కల్పించండి




ఉరవకొండ, జూన్ 18 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు గాంధీ విగ్రహం దగ్గర ఏపీ కౌలు రైతు సంఘం నిరసన కార్యక్రమం చేసాము కౌలు రైతులు రైతులు రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు మిర్చి పత్తి గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు పాల్పడుతున్న తెచ్చిన అప్పులు తీర్చలేక పంటలకు మద్దతు ధర లేక పురుగు మందు తాగి ఉరేసుకొని నిన్నటి రోజు గుంటూరు జిల్లా పల్నాడు మండలంలో కౌలు రైతులు కొండయ్య మరియు గోపాల్ రావు ఆదినారాయణ కౌలుకు చేసి గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలైన ముగ్గురు కౌలు రైతుల ఆత్మహత్యకు పాల్పడ్డారు ఈ సంఘటన మంగళవారంలో వెలుగు చూశారు గిట్టుబాటు ధరల కోసం రైతాంగం ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిన ఇటీవల కేంద్ర మంత్రి జరిపిన ప్రకటనలోనూ నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదు మ-రోవైపు ఎన్ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని వ్యాపారస్తులు అమలు చేయడం లేదు ఈ కౌలు రైతులు బల వన్మర ణానికి పాల్పడటం ఆందోళన కలిగిస్తుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సొంత భూమి ఉండి కౌలుకు చేస్తూ ప్రతి మిర్చి పొగాకు శ న గ పంటలు వేశారు పెరిగిన సాగు ఖర్చులు తగ్గిన దిగుబడులు ధరలు పతనంతో తీవ్రంగా నష్టపోయారు .పంట సాగులో నిమిత్తం సుమారు లక్షలకొద్దిగా అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపంతో పొలాలలో పురుగుమందు తాగి బలవన్మ రణానికి పాల్పడ్డారు కౌలు రైతు కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆత్మహత్య చేసుకున్న రైతుకు పది లక్షలు ఎక్సగ్రే షియా ఇవ్వాలి కౌలు రైతులు రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకొని పంటల గిట్టుబాటు ధర కల్పించాలని ఉరవకొండ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శులు సురేష్ ,వెంకటేష్, మండల నాయకులు అశ్వత్థ సుంకన్న, బజార్ సుంకన్న ,ధనుంజయ, తదితరులుపాల్గొన్నారు.




## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



యాడికి, జూన్ 18 (అనంత ప్రభ)
ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా యాడికి మండలము నగరూరు ఉన్నత పాఠశాల నుండి ఐదు మంది ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు బదిలీ అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుల్లాయప్ప ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు వై శ్రీనివాస్ యాదవ్ (ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్) నగరూరు నుండి ఉన్నత పా-ఠశాల యాడికి, బయాలజీ ఉపాధ్యాయుడు మా-ర్కస్ అప్పీదొడ్డి ఉన్నత పాఠశాలకు, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు కేశవ నాయుడు పిఎస్ హెచ్ఎం గా జక్కలచెరువుకు, గణిత ఉపాధ్యాయుడు రమణ బత్తలపల్లి ఉన్నత పాఠశాలకు, ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయుడు మహబూబ్ బాషా అమలుదిన్నే ఉన్నత పాఠశాలకు బదిలీ కావడమైనది. ప్రధానోపాధ్యాయుడు మరియు పలువురు ఉపాధ్యాయ సిబ్బంది వీరి సేవలను కొనియాడుతూ ప్రశంసించడం అయినది. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు, నరేంద్ర, కుల్లాయప్ప, గోపాల్, సావిత్రి, రఘురామయ్య, స్వరూపారాణి గ్రామస్తులు పాల్గొన్నారు

## ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ



ధర్మవరం, జూన్ 18 (అనంత ప్రభ)
ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో నూతనంగా నిర్మించబోయే బ్లాక్‌టాప్ (బీటీ) రోడ్ పనులకు బుధవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో రోజుకు వేలాది మంది రోగులు వస్తుండగా, రోడ్డు సదుపాయం వర్షాకాలంలో అత్యంత దయనీయ స్థితిలో ఉండటం వల్ల రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు, మంత్రి గారు వెంటనే స్పందించి బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఆసుపత్రి పరిసరాల్లో తగిన రహదారి సౌకర్యం ఉండకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టబడుతోంది. మంత్రి మార్గదర్శకతలో ధర్మవరం ప్రభుత్వాసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు చేయనున్నాం, అని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, ప్రభుత్వానికి, మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి, వైద్య సిబ్బంది, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిబా హాస్టల్ ప్రారంభించి, శ్రీసర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జూన్ 18 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం లో కస్తూరిబా బాలికల హాస్టల్ ప్రారంభించి, సర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యా కిట్లు ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజా ధనంతో విద్యలో కూడా రాజకీయాన్ని చేర్చిందన్నారు విద్యార్థులకు ఇచ్చే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, తదితర కిట్ల పై రాజకీయ ప్రేరేపిత జగన్ బొమ్మల ముద్రణ చేసి, విద్యా వ్యవస్థ ను భ్రష్టు పట్టించిందన్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులు కు మహాత్ముల గురించి తెలిసేలాగా, రాజకీయ గుర్తులు లేకుండా శ్రీ సర్వేపల్లి రాధాక్రిష్ణ పేరు మీద విద్యా కిట్లు అందించి, విద్యలో విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జీ.ఓ. 117 ను తెచ్చి, గ్రామాల్లో విద్యాలయాలు లేకుండా గత వైసీపీ ప్రభుత్వం చేస్తే, 117 జి.ఓ. ను రద్దు చేసి, ప్రభుత్వ పాఠశాలలు ను, విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నారా లోకేష్ నడుముబిగించారని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం విద్యార్థులు కి ఇచ్చిన విద్యా కానుకల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## యల్లనూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌల్ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



శింగనమల, జూన్ 18 (అనంత ప్రభ)
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఇస్తామన్న 20 వేల రూపాయలు ఒకేసారి ఇవ్వాలని, భూమిలేని వారు కౌలుకు భూములు చేస్తూ జీవన సాగిస్తున్నటువంటి కౌలు దారులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఈరోజు యల్లనూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌల్ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు మాట్లాడుతూ 2025 2026 సంవత్సర ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులు, మరియు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి పెట్టుబడి సాయం అందజేయాల్సిన ప్రాధాన్యత ఉంది గత ఏడాది పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర రాక రైతాంగం అప్పుల్లో కూరుకు పోయారు. ప్రస్తుతం సీజన్లో పంటలు పండించడానికి పెట్టుబడికి డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని -స్కేల్ ఆఫ్ ఫైనాన్స్%-% పెంచి రూ" 5 లక్షల వరకు పంట రుణాలు అందించాల్సిన అవశ్యకత ఉంది . %-%రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా%-% నిబంధనల ప్రకారం రూ" రెండు లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా కౌలు రైతులకు పంట రుణాలు అందించాలి. కౌలు రైతుల రక్షణ మరియు సంక్షేమానికి నూతన కౌలు చట్టం తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి సంవత్సరం పూర్తవుతున్నది ఇప్పటివరకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు ఖరీఫ్ సీజన్ పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పున పరిశీలించి ,సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని మద్దతు ధరలు పెంచాల్సి ఉంది అదేవిధంగా రైతులకు మరియు భూమిలేని కౌలు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలి , 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలి ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి గ్రామసభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రెండు లక్షల వరకు ఎటువంటి హామీలేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలని, కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కవులు చట్టాన్ని తీసుకురావాలని,

దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు రిజర్వాయర్లు ప్రధాన కాలువలు పంట కాలువల మ-రమ్మత్తులకు ప్రభుత్వము తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలని, ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం జీఎస్టీని రద్దు చేయాలని కోర-ుతున్నాం

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్.గోపాలకృష్ణ, యల్లనూరు మండలం రైతు సంఘం నాయకులు తల్లారి బాబు,వీరయ్య,పుట్లూరు మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నికృష్ణుడు యాదవ్, అంకె.రామయ్య,తలారి చిన్న ఓబుళయ్య, మారుతి,రైతులు శ్రీరాములు, తలారి లక్ష్మయ్య,కంబగిరి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు

## నూతన ఏవో కి శాలువా కప్పి సన్మానించిన కొర్రకోడు తెదేపా నాయకులు



కూడేరు, జూన్ 18 (అనంత ప్రభ)
కూడేరు మండలానికి నూతన వ్యవసాయ అధికారిగా శుభకర్ మంగళవారం రోజున నియమితులైన సందర్భంగా కొర్రకోడు తెదేపా నాయకులు బుధవారం రోజున కూడేరు రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి శుభకర ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈడిగ రామ్మోహన్, వడ్డే ప్రశాంత్, ఈడిగా ఆంజనేయులు, నందీశ్వర్, నల్లప్ప నాయుడు, ఆర్కే లోకేష్, దాసరి బుదిగుమ్మ తదితరులు పాల్గొన్నారు

## కూడేరు మండల ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ



కూడేరు, జూన్ 18 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని సుంకలమ్మ గుడి కాలనీ నందు ఉన్నటువంటి మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు (చిన్నపిల్లలకు) ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు సుంకులమ్మ కాలనీ నందు ఉన్న ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు ( పిల్లలకు) పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫామ్స్ పిల్లల స్కూల్ కిట్లను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ మీనుగలలితమ్మ, మండల కన్వీనర్ మురళి, జయప్రకాష్ గౌడ్, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర్, రోగన్నాల నాగరాజ్, బొమ్మనేని రమేష్, బొమ్మనేని చంద్ర, గండి రామంజి, చోళ సముద్రము ప్రకాష్, చిన్న ఈశ్వరయ్య ప్రధానోపాధ్యాయురాలు సారమ్మ, ఉపాధ్యాయులు తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అనంత లో నేతాజీ కాలనీ అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిడిపిఓ అనురాధ



అనంతపురం, జూన్ 18 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ పరిధిలోని నేతాజీ కాలనీ నందు అంగన్వాడి సెంటర్ ని సిడిపిఓ ఎం అనురాధ బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భ-వతులు ,బాలింతలకు మరియు పిల్లలకు ఇచ్చే టేక్ హోమ్ రేషన్ సక్రమంగా తల్లులకు అందుతుందా లేదా అని తల్లులని అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లలకి ఇచ్చే ఆహార నాణ్యత పరిశీలించినారు. ప్రీస్కూల్ పిల్లలు యాక్టివ్ గా సమాధానాలు చెప్పి రైమ్స్ చెప్పినందుకు సిడిపిఓ అనురాధ సంతోషించినారు. తనిఖీకి వెళ్ళినప్పుడు స్కూల్ నందు పిల్లలు తో పాటు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్ జి నిర్మల హెల్పర్ నారాయణమ్మ ఉన్నారు

## పి. ఎన్ పురం ప్రాథమిక పాఠశాలలో బ్యాగులు, బుక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి



కూడేరు, జూన్ 18 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామంలో బుధవారం రోజున మండల ప్రాథమిక పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక తెదేపా నాయకులు మరియు గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు (చిన్నపిల్లలకు ) పాఠ్యపుస్తకాలు , బ్యాగులు, బూట్లు,యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఎస్పీ నాయకులును ఏడుగుర్రాలపల్లె కు వెల్లకుండా అడ్డుకున్న పోలీసులు.....



అనంతపురం, జూన్ 18 (అనంత ప్రభ)
బాధిత బాలిక ఆరోగ్య పరిస్థితి ఎలాగ ఉందో ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని మెరుగైన వైద్యం అందించాలని, రక్షణ కల్పించాలని, ఆర్థికంగా సామాజికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు....లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

AP 4PG 19 06 2025 THURSDAY qxp_Layout 1 19-06-2025 06:11 AM Page 3



# నోరు అదుపులో పెట్టుకో మహాసేన రాజేష్ ఖబడ్దార్

అనంతపురం, జూన్ 18 (అనంత ప్రభ)

విలేకరుల సమావేశంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆర్ రామప్ప నాయక్ మాట్లాడుతూ....

ఆరోజు జడ శ్రవణ్ కుమార్ నాకళ్లకు ఉన్న సంకెళ్లు తీసివేయించారు.నా చేతులు కు ఉన్న బేడీలు తీసివేయించి. నా పైన ఉన్న రౌడీ షీట్ కొట్టించారు..నాకు స్వేచ్ఛ ఇచ్చింది జడ శ్రవణ్ అని చెప్పి మరి నువ్వే వీడియో పెట్టావు కదా. మహాసేన రాజేష్ మర్చిపోయావా విశ్వాసం లేని నీలాంటి కూడా ఈరోజు మా జడ శ్రావణ్ కుమార్ ని మాట్లాడే సా- యి కాదు. రాజేష్ నీలాంటి నీతిమాలిన వ్యక్తుల వలనే దళితులు పైన దాడులు.. హత్యలు జరుగుతున్నాయి. అలాగే ప్రవీణ పగడాల హత్య ను కూడా డైవర్ట్ చేసావ్ కదా.. నీతి.. నిజాయితీ తో బతకడం చేతకాక తప్పుడు వీడీయోలు చేస్తూ ఎన్నాళ్ళగానో ఇలా బ్రతుకుతున్నవు నువ్వు ఇవాళ జడ శ్రావణ్ కుమార్ ని మాట్లాడుతున్నావు సిగ్గుగా లేదు.

నువ్వు చేసిన మోసం అంత ఇంతా కాదు



అమాయకపు అమ్మాయిలను మోసం చేసి డబ్బులు దోచుకున్నాడని టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ పై గత ప్రభుత్వంలో కేసు నమోదు అయింది మర్చిపోయావా

అమాయకపు అమ్మాయిలను మోసం చేయటమే కాకుండా అమాయకులను కూడా మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ మరో కేసు నమోదు చేయించుకున్న నేరచరిత్ర గల మహాసేన రాజేష్

టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ పై ఒకటి ఒకటిగా వెలుగు చూస్తున్న మోసాలు

గత ప్రభుత్వంలో మహాసేన రాజేష్ పై బాధితుల ఫిర్యాదు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీలు బట్టబయలు.

ఇలా ప్రజలను మోసం చేసి బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న అధికార ప్రతినిధులను పెంచి పోషిస్తున్న కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతారని కూటమి ప్రభుత్వానికి జై భీమ్ రావ్ భారత్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆర్ రామప్ప నాయక్ హెచ్చరించారు.

ఇలాంటి నేరచరిత్ర ఉన్న వ్యక్తులను పార్టీలో కొనసాగించడం ఏమిటో విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్రా భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై వీర నాగరాజ్ అనంతపురం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్ కొడవండ్ల కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ హెచ్ వెంకటేసులు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం శివాలయం నూతన కార్యనిర్వనాధికారిగా.కే.నాగేంద్రుడు



అనంతపురం, జూన్ 18 (అనంత ప్రభ)

అనంతపురం కే నాగేంద్రుడు గుత్తి గ్రూప్ దేవాలయం నుండి అనంతపురం ఫస్ట్ రోడ్డు శివాలయం దేవాలయములకు ఈ నెల 11వ తేదీ నుండి కార్యనిర్వహణాధికారిగా నూతన అధికారిగా విధులలో చేరడం జరిగింది గతంలో గుత్తి గ్రూప్ దేవాలయం నందు పనిచేస్తూ ఇక్కడికిఎండోమెంట్ కమీషనర్ ఆదేశాల మేరకు అనంతపురం ఒకటావా రోడ్ శివాలయం నందు ఎండోమెంట్ కార్యనిర్వహన అధికారిగా పదవి బాధ్యత్తులు తీసుకోవడం జరిగింద







# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని ధృఢంగా చేయడానికి సమ-ర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యుల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సింద్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

మొటిమలు తగ్గిస్తుంది: విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సొంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు

1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.




2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.

3.జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.

4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో ధర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com